


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 07 జూలై 2025

పేజీలు - 10


### నేడు ఇంచార్జ్ మంత్రి

# సవిత రాక



**రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటన**

**లింగాల మండలంలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరు**

కడప బ్యూరో – మేజర్ న్యూస్

జిల్లా ఇంచార్జ్ మంత్రి, జిల్లా వెనుకబడిన తరగతులు, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత ఈ నెల 7, 8వ తేదీలలో జిల్లా పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమ, మంగళ వారం రెండు రోజుల పాటు మంత్రి జిల్లాలో పర్యటించనున్నారు. 7వ తేదీ సోమవారం కడప చేరుకుని ఉ.7.00 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి పులివెందులకు బయలు దేరి వెళ్తారు. ఉ.8.00 గంటలకు పులివెందుల టిడిపి పార్టీ ఆఫీస్ చేరుకొని పార్టీ ఆఫీస్ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం లింగాల మండలానికి బయలుదేరి వెళ్లి ఉ.9:30 నుండి మ.1.00 గంటల వరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమానంతరం మధ్యాహ్నం ఒంటి గంటకి కడప ఆర్ అండ్ బి అతిథి గృహముకు బయలుదేరి మ.2.30 గంటలకు చేరుకుంటారు. విరామానంతరం మధ్యాహ్నం ..మిగతా 2పేజీలో

# ఇంకెన్నాళ్లో!

**ఊరిస్తున్న కొత్త పింఛన్‌లు.. రేషన్‌కార్డులు**




- కొత్త పెన్షన్లు.. రేషన్‌కార్డుల విషయంలో ప్రభుత్వం మీనమీషాలు
- అవిగో.. ఇవిగో అంటూ గడిచిపోయిన 13 నెలల కాలం
- ఒకరు చస్తే కాని రాని వృద్ధాప్య పింఛన్
- క్యూ ఆర్‌కోడ్‌తో స్మార్టు రేషన్ కార్డులంటూ కాలయాపన
- కొత్త కార్డుల ఊసెత్తకుండా ఉన్నవాటిలోనే మార్పులు..చేర్పులకు అవకాశం
- పింఛన్ కోసం సచివాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్న వృద్దులు
- కొత్త దరఖాస్తుల గురించి పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం..

కడప బ్యూరో - మేజర్‌న్యూస్



కొత్త పింఛన్లు, రేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో అర్హులతోపాటు గత వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ దురుద్దేశంతో తొలగించబడిన పింఛన్ దారులు, రద్దు అయిన తెల్లరేషన్ కార్డుదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమకు ఒక కార్డు ఇప్పించలేరా? పింఛన్ మంజూరు చేయించలేరా? అని గ్రామస్థాయిలో టీడీపీ నేతలను నిలదీస్తున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లినా వారు కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో తెలుగు తమ్ముళ్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వం ఇటీవల కొత్త పెన్షన్‌లు మంజూరు చేసినా అవి గతంలో పింఛన్ తీసుకుంటూ మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల్లో అర్హులకు మాత్రమే అందజేస్తోంది. ఇక రేషన్‌కార్డులైతే అవిగో..ఇవిగో అంటూ ప్రభుత్వం ఊరిస్తూనే ఉంది. మరో నెలలో కొత్త కార్డులు మంజూరు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ తాజాగా ప్రకటించారు. వార్త 2 పేజీలో

### అసాంఘిక కార్యకలాపాలపై

# పోలీసుల ఉక్కుపాదం



కడప క్రైమ్ – మేజర్‌న్యూస్:

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ హెచ్చరించారు. జిల్లాలో గత 15 రోజుల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ జరిపిన దాడుల వివరాలను జిల్లా ఎస్పీ ఆదివారం వివరించారు. జిల్లాలో గత 15 రోజుల్లో జూదమాడుతున్న మొత్తం 159 మందిని అరెస్టు చేసి రూ. 2,85,645 నగదు స్వాధీనం చేసుకుని 22 కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్.పి గారు తెలిపారు. 9 మట్కా కేసులు ..మిగతా 2పేజీలో

### సాంస్కృతిక

# వారసత్వం



**పూటకో పగటివేషం**

**పురాణ గాధల కళారూపాలు**

**కాంతారతరహాలో ప్రదర్శనలు**

రాజుపాళెం, మేజర్‌న్యూస్:

పౌరాణిక ఇతిహాసాలు పురాణ గాధలు తెలిపే విధంగా పల్లెటూర్లలో ఇంటింటికి వెళ్లి సంచార పగటి వేసేవాళు కాలాలు మా రుతున్న ప్రదర్శనలు ఇస్తూ వస్తున్నారు యక్షగాన తరహాలో పాటలు పద్యాలతో వివిధ వేషధారణలతో వారి కళారూ పాలు అబ్బురపరుస్తాయి అప్పటి కళింగ మహా రాజు కాలం నుండి ..మిగతా 2పేజీలో

### బాబు జగ్జీవన్ రామ్ సేవలు

# చిరస్మరణీయం



**బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి**

**మాజీ డీసీఎం ఎస్.బి అంజాద్ బాషా, జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు**

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ : జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం, ఆదర్శప్రాయమని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాష, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు లు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నగరంలోని మహవీర్ సర్కిల్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ డీసీఎం అంజాద్ బాష మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాన్య కుటుంబంలో జన్మించి, స్వాతంత్ర పోరాటంలో పాల్గొని స్వాతంత్ర్య సాధనలో విశేష సేవలందించి భారత దేశ ..మిగతా 4పేజీలో

# నేడు ఇంచార్జ్ మంత్రి సవిత రాక

(మొదటి పేజీ తరువాయి)

2.55 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు చేరుకొని సా.4.00 గంటల వరకు పిజిఆర్ ఎస్ హాలు నందు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.సమావేశం ముగిసిన తర్వాత సా 4.00 గంటలకి కడప ఆర్ అండ్ బి అతిథి గృహము చేరుకొని సా.5.00 గంటల నుండి 6.30 గంటల వరకు కడప నగరం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకొని స్థానిక ప్రజా ప్రతి నిధులతో సమావేశమై రాత్రికి బస చేస్తారని తెలిపారు. 8వ తేది మంగళవారం ఉ.7:35 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలానికి ఉ.8 గంటలకు చేరుకొని, ఉ.9:35 గంటల వరకు చెన్నూరు గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమానంతరం ఉ.10 గంటలకు కడప జిల్లా కలెక్టర్ వారి కార్యాలయమునకు బయలుదేరి, అక్కడికి చేరుకొని ఉ.10:30 నుండి మ.3:30 వరకు పి జి ఆర్ ఎస్ హాలు నందు జిల్లా సమీక్షా సమావేశం నందు పాల్గొంటారని.అనంతరం మ.3.35 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహము నుండి బయలుదేరి సా.4.00 గంటలకు రోడ్డు మార్గాన గుంటూరులోని మంత్రి నివాసానికి బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం

**జూదమాడుతున్న 159 మంది అరెస్టు, చేసి రూ.2.85 లక్షల నగదు స్వాధీనం, 22 కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేసి మొత్తం 16 మంది అరెస్టు చేసి రూ. 50,570 నగదు స్వాధీనం చేసుకున్నారు. కాగా, గత 15 రోజుల్లో జిల్లాలోని పోలీస్ సబ్ డివిజన్ లలోని 258 గ్రామాల్లో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం తో పాటు కక్షల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు.

**1.4 కిలోల గంజాయి స్వాధీనం..**

గంజాయి అనుమానిత 5 ప్రదేశాలపై దాడులు నిర్వహించి 4 మందిని అరెస్టు చేసి 1.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని రెండు కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 986 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 57 మందిపై కేసులు నమోదు చేశారు.

**కోడి పందేలపై దాడులు..**

కోడి పందెం కేసు నమోదు చేసి 6 మందిని అరెస్టు చేసి రూ. 5,050 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి మొత్తం 3 కేసులు నమోదు చేసి 13.24 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఇతర నేరాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 112 కు తెలియచేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ తెలిపారు.

# జనసంద్రమైన మొహరం వేడుకలు

**బాబా ఫక్రుద్దీన్ స్వామిపీరు ఊరేగింపు**



**రాజుపాళెం,మేజర్ న్యూస్ :** మొహరం వేడుకలు ఆది వారం రాత్రి అంబరాన్ని అంటాయి టంగుటూరు గ్రామంలో పీర్ల చావిడి వద్ద నుండి బాబా ఫక్రుద్దీన్ స్వామిపీరు ఊరేగింపు జనసంద్రమైంది హిందూ ముస్లిం అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ యువకులు కేరింతలు తప్పెట్లు మేళతాళాలనడుమ బాబా ఫక్రుద్దీన్ స్వామి పీరుతోపాటు మరో తొమ్మిది చిన్న పీర్ల ఊరేగింపు సాగింది ప్రత్యేక అలంకరణలోబాబా ఫక్రుద్దీన్ స్వామి పీరు ఊరేగింపు గ్రామ సెంటర్లో కనువిందు చేసింది ఈ ఊరేగింపు అనంతరం గ్రామ సమీపంలోని కుందూనదిలో పీర్లను శుభ్రపరచి తిరిగి పీర్ల చావిడిలో భద్రపరుస్తారు గోపాయ పల్లె గ్రామంలో అర్ధరాత్రి నుండి లాలు స్వామి పీరును ఊరేగింపు నిర్వహిస్తారు సోమ వారం ఉదయం లాలుస్వామి పీరుతోపాటు బాదుల్లా స్వామి చిన్న పీర్లు ఊరేగింపు జరుగుతుంది.

# ఇంకెన్నాళ్లో!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** టీడీపీ గత ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చింది. అందులో పింఛన్ మొత్తం పెంపు ప్రధానమైనది. అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ పింఛన్, తెల్లరేషన్ కార్డులు ఇచ్చే వాధ్యత తనదంటూ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారం చేపట్టగానే ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.4వేలకు పెంచి ప్రతినెలా ఒకటోతేదీనే ఇస్తున్నారు. అంతవరకూ ఈ ప్రభుత్వాన్ని అందరూ అభినందిస్తున్నారు. కానీ పింఛన్ పొందలేని, తెల్లరేషన్ కార్డులు లేని అర్హులకు న్యాయం చేసే విషయంలో అడుగు ముందుకు పడలేదు. గత వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ వైషమ్యాలతో అర్హులైన వేలాది మందికి తెల్లరేషన్ కార్డులు తొలగించారు. వీటిని కోల్పోయిన వారిలో అత్యధికులు టీడీపీకి చెందిన కార్యకర్తలు, సానుభూతి పరులే ఎక్కువ. చివరకు అప్పటి అధికార వైసీపీలో అసమ్మతి నాయకులుగా ముద్రపడిన వారి అనుచరులకు కూడా నిర్దాక్షిణ్యంగా ఈ సౌకర్యాలను కట్ చేశారు. అర్హులున్నా వారికి కార్డులు మంజూరు చేయలేదు. వాలంటీర్లు సిఫార్సు చేసిన వారికే రేషన్‌కార్డులు మంజూరు చేస్తూ వచ్చారు. దీంతో చాలా మంది అర్హులు కార్డులకు గత ఐదేళ్ళ దూరమయ్యారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు దూరమై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని పేదలు కోరుతున్నా ప్రభుత్వం మాత్రం కాలాయపన చేస్తూనే ఉంది. సంకాంత్రి పండుగ నాటికే కొత్త పెన్షన్‌లు, తెల్లరేషన్ కార్డులు ఇస్తామని కూటమి ప్రభుత్వ పెద్దలు గతంలోనే ప్రకటించారు. కానీ ఏడాది దాటిపోయినా ఆఊసే లేదు. జిల్లాలో ప్రస్తుతం 5,74,268 మొత్తం కార్డులుండగా అందులో 5,36,699 తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద 37,298 కార్డులు కొనసాగుతున్నాయి. నికార్సుగా విచారణ చేయిస్తే అందులో 20 శాతం పైగా భోగస్ కార్డుదారులు వెలుగులోకి రావచ్చు. ఆమేరకు అర్హులకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది. అనేక మంది కొత్తవాటి కోసం ఎదురు చూస్తున్నారు. బియ్యం, కందిపప్పు విషయం ఎలా ఉన్నా ఆరోగ్య సేవల కోసం వారంతా తెల్లరేషన్ కార్డులు కోరుతున్నారు. ఇలాంటి వారంతా గ్రామ గ్రామానా స్థానిక టీడీపీ నాయకులను నిలదీస్తున్నారు. ఆ నాయకులు ఎమ్మెల్యే, ఇతర సీనియర్ నాయకుల వద్దకు వచ్చి ఈ రెండు విషయాలపై అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. త్వరలో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేయకుంటే అర్హులైన ప్రజలు పింఛన్లు, తెల్ల రేషన్ కార్డుల కోసం రోడ్డెక్కే అవకాశం లేకపోలేదు. అయితే ప్రభుత్వం మాత్రం ఇటీవల ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వడంతో పాటు స్మార్టు కార్డులు తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. ఈనెల చివరిలోపు క్యూఆర్‌కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఆ తరువాత కొత్తకార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లక్షల మంది పేదలు వీటికోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

**కొత్త పెన్షన్లపై ప్రభుత్వం మీనమేషాలు..**

ఇక పెన్షన్ విషయానికొస్తే జిల్లాలో బోగస్ పెన్షన్‌లు విచ్చలవిడిగా రాజ్యమేలాయి. జిల్లాలో ప్రస్తుతం 2,56,266 అన్ని రకాల పెన్షన్‌లు కొనసాగుతున్నాయి. 21 రకాల పెన్షన్‌ల రూపంలో రూ.110.50 కోట్ల మొత్తం జిల్లాలో ప్రతి నెల పంపిణీ సాగుతోంది. ప్రధానంగా 1,31,926 పెన్షన్‌లు వృద్ధులకు, 59,174 వితంతులకు, 37,456 పెన్షన్‌లు దివ్యాంగులకు పంపిణీ జరుగుతున్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. కాగా, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, కిడ్నీ సమస్య బాధితులకు ఇచ్చే పింఛన్లలో అనర్హులకు అందలం చేశారు. వీటిలో.. ఎక్కువ పెన్షన్ కిందిస్థాయిలోని వైసీపీ నాయకులు దోచుకున్నారు. దీనిపై ఆరోపణలు రావడంతో వివిధ రకాల పింఛన్ల పై ఇటీవల ప్రభుత్వం చేస్తున్న విచారణలో భారీగా బోగస్ వెలుగు చూస్తున్నాయి. దీంతో కిడ్నీ వ్యాధి గ్రస్థుల్లో అనర్హులకు పింఛన్లను కలెక్టర్ నిలిపివేశారు. కానీ ఇతరత్రా దివ్యాంగుల పింఛన్ల విషయమై విచారణ పూర్తికాలేదు. ప్రస్తుతం కడప, ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రుల్లో దివ్యాంగుల పెన్షన్లు పొందుతున్న వారికి పున:పరిశీలన వైద్య పరీక్షలు సాగుతున్నాయి. ఇది పూర్తయింతే భారీగా బోగస్ వెలుగుచూసే అవకాశం వుంది. గ్రామ స్థాయిల్లో ఎక్కువ మంది వైసీపీ సానుభూతి పరులే ఈ బోగస్ పెన్షన్ పొందుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కానీ చాలా మంది వృద్ధులు, వితంతులు కొత్త పెన్షన్‌లకోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నేడు..రేపు అంటూ కొత్త పెన్షన్‌లు ఊరిస్తూనే ఉన్నాయి. సచివాలయాల చుటూ వృద్దులు తిరుగుతూనే ఉన్నారు. అయితే ప్రభుత్వం గత నెలలో పెన్షన్‌లు మంజూరు చేసినా వాటిని గతంలో పెన్షన్ పొందుతూ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కేటాయించారు. దీంతో అర్హులైన కొత్త వారికి పెన్షన్‌లు దక్కలేదు. కొత్త పెన్షన్లు కూడా త్వరలోనే మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే అవరోపణలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ కొత్త రేషన్‌కార్డులు, కొత్త పెన్షన్ల కోసం అర్హులైన పేదలు మాత్రం ఆశగా ఎదురు చూస్తున్నారని చెప్పవచ్చు.

# సాంస్కృతిక వారసత్వం...





(మొదటి పేజీ తరువాయి)

శ్రీకృష్ణదేవరాయల పరిపాలనలో పగటి వేషాలు ఉన్నాయని చరిత్ర ఆధారంగా తెలుస్తోంది పగటి వేషాలలో గొప్పదనం ఒకనాటి పరిపాలకుల దృష్టికి ప్రజల సమస్యలను తీసుకురావడం వర్గమానాలను చేరువేయడం వరకు ప్రధానంగా ఈ ప్రదర్శనలు ప్రచారంలోకి వచ్చాయని తెలుస్తోంది ఆయా పాత్రలలో నడక మాటయాస భాషా ఉచ్చరణ వారికి వెన్నతో పెట్టిన విద్య అందులో వారి నైపుణ్యం దాగి ఉందిప్రతి వేషాన్ని తీర్చిదిద్దుకుని సహజత్వం ఉట్టిపడేలా ఉండే అలంకరణతో పగటిపూట ప్రదర్శనలు ఇస్తారు పాటలు, మాటలు,నృత్యాలతో ప్రజలు పిల్లలను అలరిస్తారు మూడు రోజులు పాటు పగటిపూట ప్రదర్శన అనంతరం గ్రామ ప్రజలు వారికి తోచిన విధంగా సంభవన పారితోషికం అందిస్తారు ఆ తర్వాత వేరే గ్రామానికి వెళ్లి వారి ప్రదర్శనలు ఉంటాయి అందులో పగటి వేషాల్లోనే ప్రత్యేకత ప్రావీణ్యం కలిగిన వేషం అర్థ నారీశ్వర వేషం ఒక వ్యక్తి మధ్యలో తెర కట్టుకొని ఒకవైపు పార్వతి మరోవైపు నుండిశివుడిగా అలంకరణ చేసుకొని ప్రదర్శనలు ఇస్తారు తెర మార్చుకోవడంలో వీరి నైపుణ్యం దాగి ఉంది ఈ కళారూపంతో పాటు నందీశ్వరుడు వీరభద్ర స్వామి బృంగేశ్వరుడు కళారూపాలను ప్రదర్శిస్తారు అదే రోజు సాయంత్రం శ్రీకృష్ణుడు జాంబవంతుడు నారద మహర్షి కళ రూపాలు మరుసటి రోజు భీమాంజనేయ యుద్ధం మర్నాడు సూర్పనఖ శ్రీరాముడు లక్ష్మణుడు వేషాలతో గ్రామస్తులను ఆకట్టుకుంటారు కాలానుగుణంగా పగటివేషం వేసే వాళ్లు కుటుంబ పోషణ కోసం ఆలయాల ప్రతిష్టలు గ్రామోత్సవాలు దేవర్లకు వినాయక చవితి ఊరేగింపులలోదేవత మూర్తుల ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో అల్లరిస్తాయి దేవర్లలో శక్తి వేషాలు రాక్షసులు నంసింహ స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం డీజే నృత్య రూపంలో వీరి ప్రదర్శనలు ఉంటాయి అఘోరాలు రామదండు బృందావనం కాంతార సినిమా తరహాలో వేషాలు ప్రజలను మంత్రముగ్ధులను చేస్తాయి మైదుకూరు పార్వతి నగర్ నివాసంగా కొండపల్లి వెంకటరమణయ్య,సునీల్ బృందం అటు కడప జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు రాజుపాళెం మండలం కర్నూలు జిల్లాల్లో సంచరిస్తూ పగటి వేషాలతో పల్లె ప్రజలను అలరిస్తూ వస్తున్నారు. కాలాలు మారిన ఈ పగటి వేషాల ప్రదర్శన ఇచ్చేందుకు ఇప్పటికీగ్రామాలకు వెళున్నామన్నారు చాలా ఏళ్లుగా తమ పెద్దల నుండి వారసత్వంగా పగటి వేషాలప్రదర్శనలు ఇస్తున్నామని తాము ఆరో తరానికి చెందిన వారమని వెంకటరమణయ్య తెలిపారు పగటివేషాలతో ఇంటింటికి తిరగడం వల్ల గ్రామానికి మంచిదని తెలిపారు ఈ మధ్యకాలంలో సినిమాలు వచ్చాయని కాలాలుమారిన ఈ పగటి వేషాలు ప్రదర్శన వారసత్వంగా ప్రజలకు అందిస్తామన్నారు అప్పట్లో తమ పెద్దలను సినిమాలలో నటించేందుకు పిలవడంతో ఈ ప్రాంతం నుంచి మద్రాస్ కు వెళ్లడం జరిగింది అన్నారు సినీ రంగం నచ్చక అక్కడి నుంచి తమ పెద్దలు వెనక్కి రావడం జరిగింది అన్నారు ఈ కళారూపాలతో పాటు స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వివిధ పౌరాణిక వేషాలతో తమ పెద్దలు మంచి ఆదరణ పొందారన్నారు హైదరాబాదులోని రవీంద్ర భారతి కళాక్షేత్రంలో ప్రదర్శన ఇచ్చి అప్పటి ముఖ్యమంత్రిలతో ప్రశంసలు అందుకున్నారన్నారు అలాంటి కళా ప్రదర్శనలకు రాను రాను ఆదరణ తగ్గుతున్నప్పటికీ పగటి వేషాలు కళా ప్రదర్శన ను ఇప్పటికీ ప్రజలకు అందించాలనే దృక్పథంతో ముందుకు వెళుతున్నామన్నారు.తమ పెద్దలు పగటి వేషాలు ప్రదర్శించే కాలంలో రైతులు ప్రజలు తమ తోచిన విధంగా కనక,ధన,వస్తు రూపేనా సంభావన అందించేవారు అన్నారు ఇప్పటికి కూడా పూర్వ పెద్దలు వెళ్లే గ్రామాలకు వెళ్లి పగటి వేషాల ప్రదర్శన ఇచ్చి ప్రజలు రైతులను నొప్పించకుండా వారుఇచ్చే పారితోషకాలు తీసుకొని ఆ కుటుంబం చల్లగా జీవించాలని ఆశీర్వదించి వెళుతూఉంటామన్నారు ఎలాంటి ఆస్తిపాస్తులు తమకు లేవని ప్రభుత్వపరంగా ప్రోత్సాహం అందించి సంక్షేమ పథకాలు కళాకారులకు అందించే పింఛన్లను అందించడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు పగటి వేషాల కళారంగాన్ని ఇప్పటి ప్రజలు ఆదరించాలని కోరుతున్నారు.

# తెలుగు భాషా సేవా పురస్కారం అందుకున్న డా. చింతకుంట శివారెడ్డి

### అభినందించిన ఆచార్య అల్లం శ్రీనివాసరావు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సహాయ పరిశోధకుడుగా పనిచేస్తున్న డా. చింతకుంట శివారెడ్డికి ఆదివారం పలమనేరులో "తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి" ఆధ్వర్యంలో "తెలుగు భాషా సేవ పురస్కారం అందజేశారు. సంస్థ అధ్యక్షులు పైనేని తులసినాధం నాయుడు మాట్లాడుతూ రాయలసీమ అస్తిత్వం దిశగా రచనలు చేయడం ద్వారా తెలుగు భాషా సాహిత్యాలకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా శివారెడ్డి ని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి. పార్వతి, సలహా మండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, గ్రంథాలయ సిబ్బంది అభినందించారు.

# టిడిపి కార్యకర్తకు వివాహానికి మంగళ సూత్రం అందజేత టిడిపి నాయకుడు ప్రహల్లాద రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని సింగరాయపల్లి గ్రామంలో టిడిపి నాయకుడు ఓసూరి బాలస్వామి కుమారుడు ఓ సూరి పాల బాబు వివాహానికి ఎగువ తంబళ్లపల్లె టిడిపి యువ నాయకుడు ప్రహల్లాద రెడ్డి మంగళ సూత్రం అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. ప్రహల్లాద రెడ్డి మాట్లాడుతూ.. ఎవరికైనా ఎప్పుడైనా నాతో అవసరం పడితే ఏమైనా కావాలని అడిగిన తక్షణమే మా కుటుంబంలో ఎవరైనా మన టీడీపీ కార్యకర్తలకు సహాయ సహకారాలు అందజేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి బాల నరసింహారెడ్డి,పెద్ద మాబు నరసయ్య, సైద్ బాషా, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

### దేవాలయంలలో భక్తులు పూజలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలంలో తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆయా దేవాలయ అర్చకుల నేతృత్వంలో దేవతలకు విశేష పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. దువ్వూరులోని కోదండరామ స్వామి దేవాలయం, శివాలయం, ఆంజనేయ స్వామి గుడి, గుడిపాడు లోని వెంకటేశ్వర స్వామి గుడి, శివాలయం, అలాగే కానగూడూరు, పుల్లారెడ్డి పేట, గొల్లపల్లె, ఇడమడక, తదితర గ్రామాలలోని దేవాలయాలలో ఉదయం అభిషేకం, అర్చన, నివేదన, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాల అనంతరం వివిధ రకాల రంగురంగుల పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారన్నారు. దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గోవింద, శివ, శ్రీరామ నామస్మరణతో ఆలయల ప్రాంగణం మారుమ్రోగింది. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జై వీరబ్రహ్మా జై గోవింద మాంబ నామస్మరణతో మారుమోగిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం





**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో తొలి ఏకాదశి సందర్భంగా మఠం ప్రాంగణంలో జై వీర బ్రహ్మ జై గోవింద మాంబ జై అంటూ నామస్మరణతో ఏకాహాభజన చేస్తూ మారుమోగిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం. ఈ ఏకాహ భజన ఆదివారం ఉదయం ప్రారంభమై సోమవారం ఉదయ వరకు నిర్వహించారు .బ్రహ్మంగారిమఠం మండలం అన్ని భజన బృందాలు పాల్గొని భజనలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు , భజన బృందాలకు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ప్రత్యేక దర్శనం ప్రత్యేక ఏర్పాట్లు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం తొలి ఏకాదశి సందర్భంగా గుంటూరు జిల్లా గణపవరం వాస్తవ్యులు వై సాంబశివరావు నాదెండ్ల (మండలం) వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధానం నందు భక్తులకు అన్నదానం నిర్వచించారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎన్. ఈశ్వరాచారి తన చేతుల మీద మీదుగా భక్తులకు వడ్డించారు.శ్రీ శ్రీ కనమ పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు తొలి ఏకాదశి సందర్భంగా హైదరాబాద్ వాస్తవాలు రాజేశ్వర్ వారి ధర్మపత్ని మాధవి లత రాకేశ్వర్ నవనీత బాలరాజ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతలో రాజీ పడకూడదు

### గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ పాఠశాలలతో పోటీపడాలి శాసనమండలి సభ్యుడు భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** గురుకుల పాఠశాల విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులతో పోటీపడి మంచి ఫలితాలు సాధించాలని శాసనమండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల పట్టణం బెస్తవారిపల్లె డాక్టర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి తగు సూచనలు సలహాలను అందించారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం గురుకుల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తోందని విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు అల్పాహారం మరియు భోజన సౌకర్యాలను కల్పించాలని పరిసరాలు పరిశుభ్రత పరిశుభ్రత పాటించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇక పై ఏపీలో 'పారా మెడికల్' పదాన్ని వాడొద్దు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఏపీలో ఇకపై పారా మెడికల్" అనే పదాన్ని ఉపయోగించరాదని దాని బదులుగా "అలైడ్ అండ్ హెల్త్కేర్" అనే పదాన్ని మాత్రమే అధికారికంగా వినియోగించాల్సి ఉంటుందని ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ చట్టం-2021 ప్రకారం ఈ మార్పు అమలు లోకి రాగా, పారా మెడికల్ సిబ్బందిని ఇకపై అలైడ్ అండ్ హెల్త్కేర్ సిబ్బంది అని పిలవాల్సి ఉంటుంది.

# రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శిగా చీర్ల సురేష్ యాదవ్



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్‌సిపి పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం చెన్నూరుకు చెందిన చీర్ల సురేష్ యాదవ్‌ను పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయినట్లు సురేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సురేష్ యాదవ్‌కు అభినందన, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సురేష్ యాదవ్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తారని, పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. అలాగే నన్ను రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రధాన కార్యదర్శిగా పదవికి ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి,వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి,కడప ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డికి, కమలాపురం ఇంచార్జి నరేన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మానవులకు, జంతువులకు సహజంగా సంక్రమించే వ్యాధి జూనోసిస్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మానవులకు, జంతువులకు సహజంగా సంక్రమించే వ్యాధి జూనోసిస్ అని ఉప జిల్లా, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ జూనోసెస్ దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 2025 సంవత్సరం నుండి పెరుగుతున్న జూనోటిక్ వ్యాధి ప్రమాదాలను హైలైట్ చేస్తుందని, వన్ హెల్త్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రపంచ జూనోసెస్ డే పాశ్చర్ యొక్క రాబిస్ టీకా జ్ఞాపకార్థం మరియు ప్రపంచ నివారణ, అవగాహన, సహకార ప్రయత్నాలను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచ జూనోసెస్ దినోత్సవ నినాదాలు ఏవనగా ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం, జూనోసిస్‌ను నిరోధించండి! వ్యాప్తిని ఆపండి జూనోటిక్ వ్యాధులను నియంత్రించండి! జంతువులను రక్షించండి, జూనోసిస్‌ను నివారించండి! సురక్షితమైన జంతువులు, ఆరోగ్యకరమైన ప్రజలు, జూనటిక్ వ్యాధి అనేది సకశేరుక జంతువుల నుండి మానవులకు లేదా మానవుల నుండి సకశేరుక జంతువులకు సహజంగా సంక్రమించే వ్యాధి లేదా సంక్రమణం అని, మానవ వ్యాధికారక క్రిములలో 60% కంటే ఎక్కువ జూనోటిక్ మూలం అని వివరించారు. ఇందులో అనేక రకాల బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాలు, ప్రోటోజోవా, పరాన్నజీవులు మరియు ఇతర వ్యాధి కారక క్రిములు ఉన్నాయని కావున జంతువుల నుండి సంక్రమించే వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భరత్, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర భారత్ కోసం పోరాటం చేసిన దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సమగ్ర భారత్ కోసం పోరాటం చేసిన దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ 1 పట్టణాధ్యక్షులు వంకధార నరేంద్ర రావు తెలిపారు. ఆదివారం భారతీయ జనసంగ్ వ్యవస్థాపకుడు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షులు వంకధార నరేంద్ర రావు ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓకే రాజ్యాంగం ఒకే ప్రధానమంత్రి ఒకే దేశం అనే నినాదంతో సమగ్ర భారత్ కోసం పోరాటం చేసిన దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, శివ నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రశాంత్, కార్యదర్శి హరికృష్ణ, చిన్న, గురువి రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను సన్మానించిన హరిప్రసాద్



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి, విద్యాసంస్థల చైర్మన్ నారాయణను, నెల్లూరులో ఆయన స్వగృహంలో ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ కలిసి దుశ్శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండి బాబు, రత్న సభాపతి తనయుడు బండారు నటరాజ, విజయ భాస్కర్ తది తరులు పాల్గొన్నారు.

## తిరుమల పాదయాత్ర ప్రారంభించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం మండలం పరిధిలోని, పెద్ద చెప్పలి గ్రామం నుంచి ప్రారంభమైన తిరుమల మహా పాదయాత్ర ప్రారంభించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి. ఈ యాత్ర గత 10 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తు టున్నట్లు నిర్వాహకులు శీలం ప్రభాకర్ రెడ్డినీ, పుత్తా నరసింహా రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ పాదయాత్రలో వందలాది మంది పురుషులు , యువకులు పాల్గొనగా మహిళలు సైతం పెద్దఎత్తున పాదయాత్రలో పాల్గొనడం విశేషం. పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు దారి పొడవునా ఆహార పదార్థాలు, మంచి నీరు, రాత్రికి వసతి ఏర్పాట్లు సైతం దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

### పాదయాత్ర ఇలా !

ఈ పాదయాత్ర మొదటి రోజు పెద్ద చెప్పలి, కమలాపురం , వల్లూరు మీదుగా సాయంత్రానికి కడప శివారు చేరుకొని ఆ రాత్రికి అక్కడ సేద తీరి , రెండవ రోజు భాకరపేట, మాధవరం, ఒంటిమిట్ట మీదుగా నందలూరు వద్ద ఏర్పాటు చేసిన బస( కళ్యాణ మండపం) ఆ రాత్రికి అక్కడ సేద తీరి, మూడవ రోజు రాజంపేట, పుల్లంపేట ,ఓబులవారిపల్లి ల మీదుగా రైల్వే కోడూరు వద్ద శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బస వద్దకు చేరుకొని ఆ రాత్రికి అక్కడ సేద తీరి, నాలుగ వ రోజు రైల్వే కోడూరు నుంచీ కుక్కల దొడ్డి ప్రాంతానికి చేరుకొని ఆ రాత్రికి అక్కడ సేద తీరి ఐదవ రోజు ఉదయం శ్రీ అన్నమయ్య కాలి బాట ద్వారా తిరుమల కు చేరుకుంటారు.

## శ్రీ రామాపురం క్షేత్రంలో తొలి ఏకాదశి వేడుకలు

### ఆలయ నిర్వహకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో పచ్చ తోరణాలతో నిత్య కళ్యాణ దేవత మూర్తులుగా విరాజిల్లుతున్న ఈ గ్రామంలో ఆదివారం నాడు తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ నిర్వాహకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకుఉత్తర ద్వారం దర్శనం ఏర్పాటు చేశారు. ప్రతి ఆషాడ మాసంలో వచ్చే తొలిఏకాదశి నాడు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి, శ్రీ వల్లి దేవసేన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుంటే మహా పుణ్యఫలం దక్కుతుందని భక్తులు ఇక్కడ విశ్వసిస్తుంటారు. ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉదయం ప్రధాన దేవత మూర్తులకు ప్రత్యేకమైన పూజలు అభిషేకాలు, కళ్యాణం నిర్వహించారు సాయంత్రం గరుడ వాహనంపై మోక్ష నారాయణుడు మాడవీధుల్లో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు తొలి ఏకాదశి గరుడ పురాణంలో ప్రత్యేకమైన ఏకాదశి కావున భక్తులందరూ ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి దేవత మూర్తులను దర్శిస్తే 1000 ఆలయాలు ఒకేరోజు దర్శించుకున్నంత పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## దువ్వూరులో ఘనంగా మొహరం వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో పలు గ్రామాలలో కొలువు దీరిన పీర్లు. ప్రతి ఏటా గ్రామాలలో మొహరం పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పీర్లను ప్రత్యేక అలంకరణలో పీర్ల చావడీలల్లో కోలువు తీరాయి. ఇప్పటికే పీర్ల చావడీలల్లో కొలువైన పీర్లకు 9 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ రోజు ముగింపు పలికారు. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా గ్రామాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పీర్ల ఊరేగింపులలో పాల్గొని భక్తిని చాటు కున్నారు. మండల కేంద్రమైన దువ్వూరు తో పాటు, మండలంలోని, పెద్ద సింగన పల్లె, గ్రామలలో మొహరం సందడి మొదలైంది. పీర్ల చావడీల నుండి పీర్ల ఊరేగింపు అనంతరం ఈ పీర్లను కుందూ నదిలో, బోరు బావుల దగ్గర,శుభ్రపరిచి మళ్లీ ప్రత్యేక పెట్టెలో భద్రపరుస్తారు. పలు గ్రామాలలోపీర్ల పండగ ప్రారంభమైంది. బంగారు పీరు, బాదుల్లా పీర్లును భక్తులు భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. వీటితోపాటు చిన్న పీర్లు ఈ వేడుకలో పాల్గొన్నాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే ఆరోగ్యం పై ప్రత్యేక పూజలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి బైపాస్ సర్జరీ నుంచి పూర్తి ఆరోగ్యవంతులు కావాలని ఆదివారం అర్కటవేముల గ్రామంలోని పురాతన బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తొలి ఏకాదశి సందర్భంగా సోమేశ్వర స్వామికి అభిషేకాలు పూజలు జరిగాయి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి పిలుపుమేరకు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రామచంద్ర రెడ్డి మైలవరం కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ జయరామి రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు దేవుని దయవల్ల ఎమ్మెల్యే ఆరోగ్యం బాగా కుదుటపడిందని ఇంకా మెరుగైన ఆరోగ్యవంతుడై ప్రజలకు మరింత వరదరాజుల రెడ్డి సేవ చేస్తారన్నారు.

## బీ,ఈడీ. లా కళాశాలల పరిశీలనకు కమిటీ నియామకం : ప్రొఫెసర్ పద్మ వెల్లడి

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ, లా కళాశాలల పరిశీలన పర్యవేక్షణకు కమిటీని నియమిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు తరగతులు నిర్వహించకున్నా విశ్వవిద్యాలయం పరీక్షలు నిర్వహిస్తోందని విద్యార్థి, ప్రజాసంఘాల నుంచి వినతులు రావడంతో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు మార్గదర్శకం మేరకు సీనియర్ ప్రొఫెసర్లతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. కమిటీ కళాశాలల ను సందర్శించి వాస్తవ స్థితిగతులు తెలియజేస్తుందన్నారు. ఆ మేరకు నివేదిక ఆధారంగా కళాశాలల పై తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

## శిల్పారామంలో సాంస్కృతిక సందడి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆహ్లాదరకమైన వాతావరణంలో చల్లని గాలి వేళలో పాలకొండల దగ్గర ఉన్న మన కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదిక పైన డ్రీమ్ మీడియా సుజాత వారి సహకారంతో కడప నగరానికి చెందిన అఖిల్ డాన్స్ విద్యార్థి విద్యార్థులచే శాస్త్రీయ నృత్యాలు పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో మరియు పుష్ప మూవీ వేషధారణతో ప్రేక్షకులను అల్లరించినాయి. పాటలు. రామ్మా చిలకమ్మా రామ్మా చిలకమ్మా, రాను బొంబాయికి రాను, గొబ్బియాలో గొబ్బియాలో ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్, ఫీల్డ్ సూపర్వైజర్ కి మధుసూదన్ బాబు పర్యవేక్షణ నిర్వహించబడ్డాయి.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

(మొదటి పేజీ తరువాయి)

ఉపప్రధానిగా, భారత ప్రభుత్వం లో కార్మిక శాఖామంత్రి గా,వ్యవసాయ శాఖ మంత్రిగా, పార్లమెంటులో సుదీర్ఘంగా పనిచేసిన పార్లమెంట్ సభ్యునిగా చరిత్రలో నిలిచిన మహనీయుడన్నారు. దేశంలో ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి బడుగు,బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి కార్మిక చట్టాల్లో, వ్యవసాయ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి బడుగు,బలహీన వర్గాలు ప్రజలకు ఆశాజ్యోతి గా నిలిచారన్నారు. నగర మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ పేద బడుగుబాహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయాన ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఆయన సేవలు చిరస్మరణీయమని, ఆదర్శప్రాయం అన్నారు. ఆయన అడుగుజాడలలో ప్రతిఒక్కరు నడవాలని అన్నారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి మరియు డాక్టర్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి, అంజాద్ భాషా, కడప నగర మేయర్ కే సురేష్ బాబులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైయస్సార్ జిల్లా పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు షఫీ, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ అలీ అక్బర్,రాష్ట్ర బీసీ కార్యదర్శి బసవరాజు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సంభటూరు ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## టేకూరుపేటలో ఘనంగా పీర్ల పండగ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్** పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేటలో పీర్ల పండగ మహెూత్సవ వేడుకలు చివరి రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టేకూరుపేటలో మూడు చావీడులలోని పీర్లను పురవీధుల గుండా ఊరేగింపు చేశారు చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మొక్కుబడులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్సై కొండారెడ్డి ల ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయాలను కొనసాగిద్దాం

## సంఘ సేవకులు సల్లావుద్దీన్



**కడప స్టేషన్ మేజర్ న్యూస్** యస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30,వ తేదీన జరగ బోవు యస్సీ.ఎస్టీల చైతన్య వేదిక సభ కార్యక్రమానికి సంబందించి కరపత్రలను డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం ఎదుట ఆవిష్కరణ చేసి మాట్లాడుతున్న సల్లావుద్దీన్ వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రం లో బడుగు బడుగు బలహీన వర్గాల వారి పై దాడులు దౌర్జన్యాలు హత్యలు మానభంగాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వాటిని అరికట్టే స్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు లేవు అని వారు వపోయారు, ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరం అయ్యి పోతున్న దళితులకు చేసింది ఏమి లేదు అని వారు తెలిపారు ఆనాడు ఓట్ల కోసం అధికార కోసం ఎన్నో ఎన్నోన్నో మాయ మాటలు చెప్పి తీరా అధికారం లోకి వచ్చాక యస్సీ.ఎస్టీలకు పేరుకే కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆయా కార్పొరేషన్ లకు నిధులు కేటాయించ కుండా మోసం చేసారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ ఎస్టీలపై దాడులు జరుగుతుంటే అరికట్టలేని స్థితి అటు బోనిచ్చి వారిపై కేసులు కూడా నమోదు చేయలేని స్థితిలో ఈ రోజు కూటమి ప్రభుత్వం ఉంది అంటే ఎంత దారుణంగా ప్రభుత్వం ఉందో అర్ధం చేసుకోవాలి అని అందుకే ఈనెల 30,వ తేదీన జరగబోయే యస్సీ.ఎస్టీల చైతన్య వేదిక సభను జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ లందరూ పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు,

# శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల వెలసిన పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణరాజ శర్మ అర్చకులు రాజ సిహాల ఆధ్వర్యంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి ,ఈవో వెంకట రమణ కార్యవర్గ సభ్యులు, శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వైకాపా నాయకులు గంగాధర్ రెడ్డి, కోడి రమణ, తోటమ్ శెట్టి హరి తదితరులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. వివిధ జిల్లాల నుంచి ఈ రాష్ట్రాల నుంచి భక్తులు ఉదయం నుంచి స్వామివారినీ పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకుని తరించారు.

# తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## కన్వీనర్ విజయ భాస్కర్ రెడ్డి

## రేపు చెన్నూరుకు మంత్రి సవిత రాక



**చెన్నూరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తైన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట చెన్నూరు మండలంలోని బెస్త కాలనీలో సుపరిపాలనలో "తొలి అడుగు" మంగళవారం ఉదయం నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తోపాటు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి రానున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ అలాగే మండల ప్రజలకు ఎవరికైనా సమస్యలు ఉన్నట్లు అయితే చెప్పుకునేందుకు మంగళవారం ఉదయం 8 గంటలకు చెన్నూరు బెస్త కాలనీకి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలిపారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఐ.శివారెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ఆవుల పవన్ కుమార్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, కమలాపురం మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఆకుల చలపతి, టీడీపీ బీసీ నాయకుడు బడి గింజల మురళి,టీడీపీ నేతలు రామకృష్ణా రెడ్డి,భవానీ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఇస్మాయిల్



**కమలాపురం మేజర్ న్యూస్** వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కమలాపురానికి చెందిన యువనాయకుడు ఇస్మాయిల్ నియమితులయ్యారు తనను ఆపదవికి ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి, కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డికి, కమలాపురం ఇంఛార్జ్ నరేన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు .ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నన్ను ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని తాను శక్తివంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ఈ పదవికి నియమించినందుకు పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వ పాలన

## టిడిపి నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా ఏడాది పాలన గడిచిందని, ప్రభుత్వం పాలన పట్ల ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారని టిడిపి నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పదవ డివిజన్లో ఆదివారం సపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి, స్థానిక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన పథకాలపై కరపత్రాలను అందిస్తూ, వృద్ధులను పలకరిస్తూ పెన్షన్ వస్తుందా, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, గత వైసిపి ప్రభుత్వం లా మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో పెన్షన్ వృద్ధుల కు రూ,4000. దివ్యాంగులకు రూ,6000 ఇవ్వడం లేదని, ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పన కోసం నారా లోకేష్, పరిశ్రమల స్థాపనకు పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసిందని, ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఒక్క ఏడాది అయినా ఒక్క ఉద్యోగం కల్పించిందా అని ఆయన ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలవుతాయని, పథకాలపై వైసీపీ నాయకుల దుష్ప్రచారం, కేవలం ఉనికి కోసమే అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి, కొండ్రెడ్డి జనార్ధన్ రెడ్డి, వెంకటరమణ, చంద్రశేఖర్ రెడ్డి, సూరి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చనిపోయిన జీవాలకు నష్టపరిహారం అందించాలి

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆదివారం ఉదయం వేంపల్లె-తాళ్లపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి 19 జీవాలు చనిపోయాయి, 12 జీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. దీంతో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జీవాలు తాటిమాకులపల్లి గ్రామానికి చెందిన గంగులయ్యకు చెందినవిగా, అతను ఒక పేద వాడు, దళితుడని, తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి కోరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, నాయకులు ఉత్తన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే విద్యుత్ సమ్మెను జయప్రదం చేయాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఈ నెల 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను విద్యుత్ రంగ కార్మికులు శతవిజయంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య అన్నారు. ఎర్రగుంట్లలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2003 విద్యుత్ చట్టానికి సవరణలు తెచ్చే పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు నెట్టేస్తోందని, ఇది లక్షలాది కార్మికుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే కుట్ర అని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థల్ని విడగొట్టి కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఉత్తరప్రదేశ్, చండీగఢ్లలో ఇప్పటికే డిస్కంలను ప్రైవేటు సంస్థలకు అప్పగించినట్టే, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆదానీ గ్రూప్ వంటి కార్పొరేట్ కంపెనీలకు విద్యుత్ పంపిణీ బాధ్యతలు అప్పగించే ప్రక్రియ మొదలైందని తెలిపారు. ఈ విధానం వల్ల విద్యుత్ సేవలు ప్రజలకు మౌలిక హక్కుగా కాక, కార్పొరేట్ లాభాల కోసం సరఫరా అయ్యే వస్తువుగా మారుతుందని, ప్రజలకు అధిక ధరలు, నాసిరకం సేవలు తప్ప వేరేమీ ఉండబోవని స్పష్టం చేశారు. ప్రభుత్వ నియంత్రణ పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 9వ తేదీన సమ్మె కార్మికుల పక్షాన గళంగా మారాలని పిలుపునిస్తూ, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు ఉద్యమంలో పాల్గొనాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సార్వత్రిక సమ్మె కేవలం ఒక డిమాండ్ ఉద్యమం కాదు%౯% ఇది కార్మికుల మీద పడి వచ్చే నల్ల మేఘాలపై సమిష్టిగా గర్జించే తుఫాను కావాలి, అని అన్నారు.

# జూలై 9న సమ్మె జయప్రదం చేయండి!

## యుఈయు. సిఐటియు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకులు నాయబ్ రసూల్,పిలుపునిచ్చారు. ఆదివారం దువ్వూరు విద్యుత్ కార్యాలయం ఆవరణంలో సమ్మె కోసం ప్రత్యేకంగా ప్రచురించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం బి.నాయబ్ రసూల్ మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి బడా కంపెనీల యజమానులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమ దోపిడీని దోచుకు తినే విధంగా చట్టాలను మారుస్తున్నారని ఇది ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని తెలిపారు. విద్యుత్ శాఖలో పెండింగ్ లో ఉన్న 4 డి ఏ లు విడుదల చేయాలి, ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ కు బదిలీ చేయాలి. 2014 నుండి కోర్టు పెండింగ్ లో ఉన్న జేఎల్ఎం గ్రేడ్ 2 జేఎల్ఎం కు ప్రమోషన్లు ఇవ్వాలి . రిటైర్డ్ అయిన ఈపీఎఫ్ ఎంప్లాయిస్ కి మెడికల్ సౌకర్యం కల్పించాలి. కేంద్రం పనిగంటలను 12 గంటలకు పెంచి, రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలకు, పని గంటల పెంచి, జీతాలు పెంచ కుండా, దోపిడీ చేస్తుందన్నారు. కార్మికులకు పోరాడే హక్కు లేకుం డా చేసి ఉద్యమాలను లేకుండా చేయాలని కుట్రలను కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాల ద్వారా బి.జె.పి దాని విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9,వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో, ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలపాలని అన్నారు మైదుకూరు డివిజన్ యూనియన్ సభ్యులు గుడిసె నర సింహులు, బి వి కృష్ణారెడ్డి, శివరామకృష్ణ, తాహిర్ బాషా, పోకల బ్రహ్మయ్య, గూడ రామకృష్ణారెడ్డి, కుమార్ బాబు, అల్తాఫ్ పాల్గొన్నారు.

# దళిత చిహ్నం డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్

## ఘనంగా డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 115వ వర్ధంతిలి

## స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు



**పులివెందుల మేజర్ న్యూస్** అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసి ఆయన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగజ్జీవన్ రామ్ దళిత చిహ్నం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 115 వ వర్ధంతి సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ రాజా కళానిలయం లో నృత్య చిన్నారుల నడుమ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, శ్రీ రాజా కళా నిలయం నృత్య శిక్షకుడు రాజా లు డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్‌లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారు. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జగ్జీవన్ రామ్ అర్రా టౌన్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ మొదటి విభాగంలో ఉత్తీర్ణుడయ్యాడు."అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్. స్వాతంత్ర్య సమర యోధుడిగాను, సంఘసంస్కర్తగాను రాజకీయ నాయకుడిగాను దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సభ్యులు బండారు రాజు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి పూజలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించినట్లు ఈఓ హనుమంతరావు తెలిపారు. ఉదయం అభిషేకం, అర్చన, నివేదన, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాల అనంతరం వెండి శంకుచక్రాలు, కిరీటంతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారన్నారు. దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు..గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక పుల్లయ్యతోటలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆదివారం ఆ ప్రాంతం లో త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అదే ప్రాంతానికి చెందిన నగేష్ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ చొరవ ద్వారా పంచాయతీ సిబ్బంది అదనపు పైపులను దింపి సమస్య పరిష్కారం చేశారు. పంచాయతీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ప్రజలను సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

# బాబు జగజీవన్ రామ్ 39వ వర్ధంతి



**పులివెందుల మేజర్ న్యూస్** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో పులివెందులలో పాత ఎమ్మెల్యే ఆఫీసులో శ్రీ బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి వైయస్ మనోహర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర, రైల్వే శాఖ,కార్మిక శాఖ రవాణా శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా, పని చేశారు 50 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా , బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశారు.కార్మిక చట్టాలను కూడా తీసుకొచ్చిన నాయకులు.ఓటమి లేకుండా తిరుగులేని నాయకునిగా ఎదగారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్. గోటూరు చిన్నప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి.నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్.మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీజ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సిసెల్ రాష్ట్ర కార్యదర్శికాళ్ళ భాస్కర్, పులివెందుల మున్సిపల్ కౌన్సిలర్లు కోడి రమణ. దాసరి చంద్రమౌళి. నాగభూష ణం డేనియల్. ఖాదర్. బాల అశ్విత్ రెడ్డి. అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్. వైస్సార్సీపీ తాలూకా అధ్యక్షులు అగ్రహారం రవి, పులివెందుల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా దివ్యాంగుల అధ్యక్షులు భాస్కర్, వైఎస్ఆర్సిపి నాయకులు సూరి, కృష్ణమూర్తి, అంజి, వీరయ్య. వీరజహంగీర్. హరి. కనక. వెంకట సుబ్బయ్య, వెంకటస్వామి, సాయి, సురేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగజీ వన్ రామ్ ఉప ప్రధానమంత్రి తో పాటు అనేకమైన ఉన్నత పదవులు నిర్వహించారని, ఆయన చూపిన మార్గంలో నేటితరం నాయ కులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# పీర్ల పండుగకు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డికి ఆహ్వానం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** పోరుమామిళ్ల పట్టణంలోని ఉద్దీకట్టవీధి ముస్లిం సోదరులు శ్రీ శ్రీ శ్రీ మౌలాలి స్వామి పీర్ల పండుగ మహెూత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ప్రెసిడెంట్ యస్. జమాల్ బాషా, క్యాషియర్ మాహిర్, ఉద్దీకట్ట వీధి యువత వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, సయ్యద్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

# ముస్లిం ప్రజానీకానికి మొహర్రం పర్వదిన శుభాకాంక్షలు

## పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** త్యాగ గుణాన్ని గౌరవించేందుకు వీరత్వం నుంచి స్ఫూర్తి పొందేందుకు జరుపుకునే ఈ పండుగ భార సైదా, మరియు మొహర్రం , మానవాళి లో ఐక్యతను నింపాలని కడప జిల్లా పెండ్లి మర్రి కాంగ్రెస్ మండల ఆధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా ముస్లిం సోదరి, సోదరు లకు మొహర్రం శుభాకాంక్షలు తెలియ జేశారు. దయ,కరుణ,శాంతికి ప్రతీక మొహ రం మహమ్మద్ ప్రవక్త మనవడు హజ రత్ ఇమామ్ హుస్సేన్ అలైహిస్సలాం గుర్తుగా నిర్వహించుకునే ఈ పండుగను రాష్ట్రం లోని ముస్లిం సోదరి సోదరులు భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా జరుపుకోవాలని అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.

# ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలుస్తున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఆపద లో ఉన్నవారికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేదోడుగా నిలుస్తుందని ఎర్ర గుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం మానవతా చైర్మన్ డి రఘురామిరెడ్డి అధ్యక్షతన గౌతమ్ స్కూల్ నందు నిర్వహించారు. సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ హర్ష వర్ధన్ రెడ్డి అనంతరం మానవతా సేవల గురించి వివరించారు. అనంతరం 2025 - 26 సంవత్సరానికి గాను నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్య వర్గం చేత మానవతా సంస్థ జిల్లా బాధ్యులు డాక్టర్ సుబ్బిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా సానేపల్లి మధుసూదన్ రెడ్డి, సెక్రటరీగా జీ రాఘవరెడ్డి, ట్రెజరర్‌గా ఏ సురేష్, ఉపాధ్య క్షులుగా జి ఉపేందర్ రెడ్డి, సంయుక్త కార్య దర్శిగా పిఎన్ తిరుపాల్రెడ్డి, ఈసీ ఎడ్యు కేషన్ మెంబర్గా జే భాస్కర్, ఈసీ అవేర్నెస్ సభ్యులు గా జి ప్రభాకర్ రెడ్డి, ఈసీ హెల్త్ సభ్యులుగా డి ఓబులయ్య, ఈసీ ఎమర్జెన్సీ సభ్యులుగా అహ్మద్ హుస్సేన్లను ఎన్నుకోబడ్డారు. మాజీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎన్ రామాం జనేయరెడ్డి రంగయ్య సీనియర్ సభ్యులు మేడా రమేష్‌బాబు చెన్నకేశవరెడ్డి రాజ వర్ధన్ రెడ్డి రాజారెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొ న్నారు.

**అభాగ్యులకు మానవత ఆర్థిక సాయం**

ఈ సందర్భంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న సుందరయ్య నగర్‌కు చెందిన నంది సుబ్బమ్మకు సంస్థ తరపున రూ.5000, ఈసీ మెంబర్ భాస్కర్ వేయి రూపాయలు, అలాగే కటిక బజారుకు చెందిన కేశ వెంకట రమణకు సంస్థ తరపున రూ.5000, అధ్య క్షుడు మధుసూదన్ రెడ్డి వేయి రూపాయలు చైర్మన్ రఘురామిరెడ్డి రూ.1000 రూపా యలు సీనియర్ సభ్యులు మేడ రమేష్ బాబు వేయి రూపాయలు వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆరోగ్యం మెరుగుపరుచు కోవా లని ఆర్థిక సహాయం చేశారు.

# మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ మరియు మున్సిపల్ మేనేజర్ మునికుమార్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్‌లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారు. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జగ్జీవన్ రామ్ అర్రా టౌన్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ మొదటి విభాగంలో ఉత్తీర్ణుడయ్యాడు."అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్. స్వాతంత్ర్య సమర యోధుడిగాను, సంఘసంస్కర్తగాను రాజకీయ నాయకుడిగాను దేశానికి ఆయన అందించిన సేవలు చిర స్మరణీయం. జగ్జీవన్‌రామ్ అంటరానివారి శ్రేయస్సుకోసం తన జీవి తాన్ని అంకితం చేసిన దళిత చిహ్నంగా అభివర్ణించారు. కార్య క్రమం లో కౌన్సిలర్ కోడి రమణ,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతఃకరణ శుద్ధితో ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం

## మానవత అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు

## అట్టహాసంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




**వేంపల్లె మేజర్ న్యూస్:** అంతః కరణ శుద్ధితో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దామని ఆ సంస్థ అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. మానవత మం డల శాఖ చైర్మన్ బి. చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి పాల్గొని, నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డా. యోగేశ్వర బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావమే లక్ష్యంగా ముందుకెళ్తే ఉత్తమ సమాజ నిర్మాణా నికి దోహద పడుతుందన్నారు. మానవత వ్యవస్థాపకుడు రామ చంద్రారెడ్డి ఆశయాల మేరకు స్వచ్ఛందం సంస్థ అభివృద్ధికి సాయ శక్తులా కృషి చేస్తానని, సభ్యుల సహాయ సహకారాలు అందిం చాలని కోరారు. జిల్లా సంయుక్త కార్యదర్శి కావలి కృష్ణతేజ, ప్రాంతీయ చైర్మన్ చల్లా బాలాజీ, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు అపూర్వ స్పందన

## టిడిపి నేత రఘునాథ్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** శ్రీవీరాంజనేయ సర్వీస్ ఆధ్వర్యం లో నిర్వహించిన జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఆదివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు టిడిపి సీనియర్ నేత, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూ లకు దాదాపు 70 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఏఐఎల్ డిక్సన్ సంస్థ ప్రతినిధులతో బిటెక్ రవి చర్చించి ఈ ఉద్యోగ అవకాశాన్ని కల్పించా రని రఘునాథ్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు నియోజకవర్గ బాధ్యుడు ఎం.రవీంద్రనాథ్ రెడ్డి కృషి ఎనలేనిదన్నారు. డిక్సన్, అక్షిత ఎలివేటర్స్ సంస్థల నిర్వహణపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం పొందిన వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఇతరత్రా సౌకర్యా లు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నారాయణ రెడ్డి, హెచ్ఆర్ ఎల్లమ్మ, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, జబిబుల్లా, మడకశ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం వేడుకల్లో వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట సున్నం బట్టి సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గూగూడు కుళా యి స్వామిని ఆదివారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, లు దర్శించుకున్నారు. ముందుగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలు అందుకున్నారు. అనంతరం గూగూడు గులాయి స్వామిని దర్శిం చుకున్నారు. ముజావర్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చక్కర సదింపులను అందజేశారు. మీ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండగ పీర్ల పండగ అన్నారు, మహెూన్నత త్యాగానికి ప్రత్యేక మోహరం అన్నారు. సమాజ శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈ మొహర్రం అన్నారు. అంతకుముందుగా వైకాపా నాయకులు పద్మనాభ రెడ్డి, రవి వారిని బ్యాండ్ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారిని దుష్యాల్వాలతో సత్కరిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి రమణ, లక్ష్మీ ప్రసన్న, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, ఇమాంబి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్, బాల అశ్వర్థ రెడ్డి, సోపాల వీర, యనమల కిట్ట, హరి, శ్రీని వాసులు రెడ్డి, తదితరవైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర భారత్ కోసం పోరాటం చేసిన దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సమగ్ర భారత్ కోసం పోరాటం చేసిన దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ 1 పట్టణాధ్యక్షులు వంకధార నరేంద్ర రావు తెలిపారు. ఆదివారం భారతీయ జనసంగ్ వ్యవస్థాపకుడు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షులు వంకధార నరేంద్ర రావు ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకే రాజ్యాంగం ఒకే ప్రధానమంత్రి ఒకే దేశం అనే నినాదంతో సమగ్ర భారత్ కోసం పోరాటం చేసిన దేశభక్తుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, శివ నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రశాంత్, కార్యదర్శి హరికృష్ణ, చిన్న, గురివి రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పర్వదినం

## ఆలయాలలో విశేష పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఆషాడ శుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి పర్వదినాన్ని ఆదివారం పట్టణంలో భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీమహా లక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం, రతనాల వెంకటేశ్వర స్వామి, లలితా దేవి (అన్నా చెల్లెలు) ఆలయం, శివాలయం, శ్రీకృష్ణాలయం, పాండురంగ స్వామి ఆల యం, అన్ని ప్రాంతాల్లో ఉన్న రామాల యాల లో, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో, ఇస్కాన్ మందిరంలో మూలవిరాట్టులకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు, అర్చన లు, మహా నివేదనం, మహా మంగళ హారతి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించు కొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా సత్యనారాయణ స్వామి ఆలయంలో సాయం త్రం విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు.

# మానవులకు, జంతువులకు సహజంగా సంక్రమించే వ్యాధి జూనోసిస్




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మానవులకు, జంతువులకు సహజంగా సంక్రమించే వ్యాధి జూనోసిస్ అని ఉప జిల్లా మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ జూనోసెస్ దినోత్సవం సందర్బంగా అవగాహన సమావేశం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 2025 సంవత్సరం నుండి పెరుగుతున్న జూనోటిక్ వ్యాధి ప్రమాదాలను హైలైట్ చేస్తుందని, వన్ హెల్త్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రపంచ జూనోసెస్ డే పాశ్చర్ రాబిస్ టీకా జ్ఞాపకార్థం మరియు ప్రపంచ నివారణ, అవగాహన మరియు సహకార ప్రయత్నాలను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచ జూనోసెస్ దినోత్సవ నినాదాలు ఏవనగా ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం, జూనోసిస్‌ను నిరోధించండి! వ్యాప్తిని ఆపండి జూనోటిక్ వ్యాధులను నియంత్రిం చండి! జంతువులను రక్షించండి, జూనోసిస్‌ను నివారిం చండి! సురక్షితమైన జంతువులు, ఆరోగ్యకరమైన ప్రజలు, జూనటిక్ వ్యాధి అనేది సకశేరుక జంతువుల నుండి మానవులకు లేదా మాన వుల నుండి సకశేరుక జంతువులకు సహజంగా సంక్రమించే వ్యాధి లేదా సంక్రమణం అని, మానవ వ్యాధికారక క్రిములలో 60% కంటే ఎక్కువ జూనోటిక్ మూలం అని వివరించారు. ఇందులో అనేక రకాల బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాలు, ప్రోటోజోవా, పరాన్నజీవులు మరియు ఇతర వ్యాధికారక క్రిములు ఉన్నాయని కావున జంతువుల నుండి సంక్రమించే వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించి ఆరో గ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భరత్, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి మాతకు చీరె, సారె సమర్పణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ఆషాఢ మాస తొలి ఏకాదశి అమ్మవారి పుట్టింటి సారే విశేష శుభ దినం సందర్భంగా సహాయ కమిషనర్ మరియు ఈ.వో జే.వెంకటసుబ్బయ్య ఆద్వర్యంలో అమ్మవారికి విశేషంగా పుట్టింటి సారే పూజా కార్యక్రమం నిర్వహించారు.

**శాకంబరీ అలంకారం**

కొలువైన స్వామివారి దేవేరి రాజరాజేశ్వరీ అమ్మవారికి ఆదివారం శాకం బరీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో భక్తాదులు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామి వారిని అమ్మవారిని దర్శించి పూజా కార్యక్రమములలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు గైకొన్నారు.



# బద్వేల్ ఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నిక

## అధ్యక్షునిగా నరసింహా రెడ్డి ... కార్యదర్శిగా శివరామి రెడ్డి



**బద్వేల్ మేజర్ న్యూస్.** బద్వేల్ యూనిట్ఎన్జీవో సంఘం అధ్యక్షునిగా నరసింహా రెడ్డి కార్యదర్శిగా శివరామి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నుంచి వచ్చినఎన్నికల అధికారి నిత్య పూజయ్య, సహాయఎన్నికల అధికారి నరసింహా రెడ్డి సంయుక్తంగా తెలిపారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కార్యాలయము నందు బద్వేల్ ఎన్జీవోస్ తాలూకా యూనిట్ ఎన్నికల సందర్భంగా జిల్లా నుండి ఎన్నికల అధికారిగా నిత్య పూజయ్య, సహాయఎన్నికల అధికారిగా నరసింహా రెడ్డి,పరిశీలకులగా, డి. రవికుమార్, ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించేందుకు బద్వేల్ ఎన్జీవో యూనిట్ తరఫున మొత్తం 16 మంది కార్యవర్గ సభ్యులు నామినేషన్లు వేయాల్సి ఉండగా ఒక్క ఒక్కరు మాత్రమే నామినేషన్ వెయ్యడంతో జిల్లా నుంచి వచ్చిన ఎన్నికల అధికారులు బద్వేల్ యూనిట్ ఎన్జీవోస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులను అదేవిధంగా యూనిట్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఎన్ని కైన కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు పదవులలో కొనసాగుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సజావుగా నిర్వహిం చేందుకు జిల్లా నుంచి వచ్చిన ఎన్నికల సంఘం అధికారులు వారు మాట్లాడుతూ 16 స్థానాలకు ఒక్కక్క నామినేషన్ వేయడంతో పోటీ లేకుండా ఎన్నికల అధికారి 16 మంది కార్యవర్గ సభ్యుల ను ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. అధ్యక్షునుగా టి. నరసింహా రెడ్డి, సహాధ్యక్షు నుగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షునుగా, శ్రీనివాస రెడ్డి, బి. మల్లిఖార్జున రావు, బి. యంగయ్య, కె. బాలుడు, కె. వెంకటమ్మ, హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీస్ గా టీవీఎన్ కృష్ణ శర్మ, సి. బ్రాహ్మానంద రెడ్డి, పి. మధుసూదన్ రెడ్డి, కె. నారా యణ, లక్ష్మి నరసమ్మ,, కరీమున్, ఆర్గనైజయింగ్ సెక్రటరీ, వి. వెంకటే శ్వర్లు, కోశాధికారి, రమణయ్య, డిఈసి. మెంబెర్, కె. చిరంజీవి, ఎన్నికైనట్టు ప్రకటించారు, ఈ కార్యవర్గం 3 సంవత్సరాలు కొనసాగు తుంది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా, జిల్లా అధ్యక్షులు,బి. శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగానూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి, డి. రవికుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు. జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, డిపిపి. ఆర్. సి, త్వరలో వస్తాయని తెలియ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, శ్రీనివాసులు, బాల పుల్లయ్య,పద్మనాభం, పోలి రెడ్డి పాల్గొన్నారు.

# త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక మొహర్రం పండుగ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అయిన మొహర్రం పండుగను ఆదివారం పట్టణంలో నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం పండుగ. ఇస్లామిక్ క్యాలెండర్ లో మొదటి నెల మొహర్రమని, ఈ పండుగ నుండే ఇస్లాం మత కేలండర్ ప్రారంభం అవుతుంది. హజ్రత్ మరణానికి సంతాపం తెలిపే కార్యక్రమమే ఈ మొహర్రం. ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని మొహర్రం సందర్భంగా గుర్తు చేసుకోవాలి.

# చిన్నా పెద్ద ఇష్టంగా తినేదే చాక్లెట్

## నేడు ప్రపంచ చాక్లెట్ డే



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ చాక్లెట్ దినోత్సవం (అంతర్జాతీయ చాక్లెట్ దినోత్సవం) ప్రతి సంవత్సరం జూలై 7న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. చాక్లెట్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజల్లో అవగాహన కలిగించడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు.

**చరిత్ర**

రోజూ వేడుకలో చాక్లెట్ ఉపయోగం ఉంటుంది. 1550, జూలై 7న ఐరోపాలో మొదటిసారిగా చాక్లెట్ తయారయిందని లభించిన ఆధారాల వల్ల తెలుస్తోంది. దానికి గుర్తింపుగా తొలిసారిగా 2009, జూలై 7న ప్రపంచ చాక్లెట్ దినోత్సవం జరుపబడింది.

**ఇతర దేశాల్లో చాక్లెట్ దినోత్సవాలు**

చాక్లెట్ దినోత్సవం ఒక్కో దేశంలో ఒక్కో రోజు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. పశ్చిమ ఆఫ్రికాలోనే కోకో వంటి సంస్థల రెండవ అతిపెద్ద ఉత్పత్తి దేశమైన ఘనాలో ఫిబ్రవరి 14న చాక్లెట్ దినోత్సవం జరుపుకుంటారు. లాట్వియాలో జూలై 11న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మరికొన్ని ప్రాంతాలలో జనవరి 10న బిట్టర్‌స్వీట్ చాక్లెట్, జూలై 28న మిల్క్ చాక్లెట్, సెప్టెంబరు 22న వైట్ చాక్లెట్, డిసెంబరు 16న చాక్లెట్ కవర్డ్ వంటి దినోత్సవాలు జరుపుకుంటారు.

# నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

# నేడు రంపతాడు పంచాయితీలో "తొలి అడుగు" కార్యక్రమం

## సభను విజయవంతం చేయండి. మండల కన్వీనర్ ఎస్.పి.జి.ఆర్.



సంగటి పెద్ద గంగిరెడ్డి, మండల టిడిపి

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి,, మరియు కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పి. కృష్ణ చైతన్య రెడ్డి సోమవారం ఉదయం 9.30 గంటలకు మండలంలోని రంపతాడు పంచాయితీ మమ్ము సిద్దుపల్లి గ్రామానికి విచ్చేస్తున్నందున తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ మెంబర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఐ టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎస్.పి. జి. ఆర్ పత్రికా ముఖంగా పిలుపునిచ్చారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో.. కడపకు మొదటి ర్యాంక్

## 23,284 కేసులు పరిష్కారం, రూ.34.53 కోట్ల మొత్తము కక్షిదారులకు చెల్లింపు




కడప ప్రతినిధి - మేజర్ న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 5న శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. జిల్లా వ్యాప్తంగా 24 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. జాతీయ లోక్‌అదాలత్ లో జిల్లావ్యాప్తంగా క్రిమినల్ 22700 కేసులు, 213 సివిల్ కేసులు మరియు 371 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారము కాబడినవి, రూ.34,53,61,148 కచ్చిదారులకు చెల్లించబడినది. కడప నందు 4482 కేసులు, పొద్దుటూరు నందు 2556 కేసులు, రాజంపేట నందు 223 కేసులు, రాయచోటి నందు 906 కేసులు, బద్వేల్ నందు 3652 కేసులు, మైదుకూరు కోర్ట్ నందు 1329 కేసులు, జమ్మలమడుగు నందు 3696 కేసులు, సిద్దవటం నందు 461 కేసులు, రైల్వేకోడూరు నందు 482 కేసులు, పులివెందుల నందు 1656 కేసులు, నందలూరు నందు 909 కేసులు, లక్కిరెడ్డిపల్లి నందు 2100 కేసులు, కమలాపురం నందు 832 కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడినవి.జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ ప్రతినిధులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ వారికి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రిక విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అధికారులు అందరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జులై 10న విద్యారంగ సమస్యల పై మహా ధర్నాను జయప్రదం చేయాలని పిడియస్‌యు ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరణ



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యల పరిష్కరించాలని జూలై 10వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ నందు జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగరంలో సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయింది విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగానే మిగిలి ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలో మూతపడుతున్నాయి రాష్ట్రవ్యాప్తంగా 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. జీవో నెంబర్ 77వలన పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పీజీ విద్యకు దూరమవుతున్నారు. తల్లికి వందనం పథకాన్ని 2024- 25 విద్యా సంవత్సరంలో అమలు చేయకుండా ఈ విద్యా సంవత్సరంలో అనేక షరతలు విధించారు. దీనివలన లక్ష మంది విద్యార్థులు తల్లికి వందనం పథకానికి దూరమవుతున్నారు. మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేస్తా ఉన్నారు, మెడికల్ కళాశాల భూములు కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారు. మెడికల్ విద్య ప్రైవేటీకరణ చేసే జీవో నెంబర్ 108,109 రద్దు చేయాలి, సంక్షేమ హాస్టల్లు సంక్షోభంలో ఉన్నాయి. నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత ఏడాది కాలంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్తవ్యస్తకు గురవుతున్నారు.ఈ సమస్యల పరిష్కారానికి జూలై 7న అన్ని జిల్లా కేంద్రాల్లో, జూలై 10న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నగర నాయకులు యశ్వంత్,రమణ, నరేష్, రాజేష్, చంద్రశేఖర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు శునకాలకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాలు వేయించాలి

## జంతు సంక్రమిత వ్యాధులను నివారించాలి

## ప్రపంచ జూనోసిస్ దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : జంతు ప్రేమికులు తమ పెంపుడు శునకాలకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాలు వేయించి జంతు సంక్రమిత వ్యాధులను నివారించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత రాబిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని స్థానిక పశుసంవర్ధక శాఖ పాలీ క్లినిక్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్యఅతిథిగా హాజరై యాంటీ రేబిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు జూనోసిస్ (జంతు సంక్రమిత) వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. లూయీపాశ్చర్ శాస్త్రవేత్త మొదటిసారిగా 1885 జులై 6న కుక్క కాటుకు గురైన బాలుడికి రాబిస్ వ్యాధి రాకుండా టీకాను విజయవంతంగా కనుగొనడం జరిగిందన్నారు. దీంతో నాటి నుంచి రోజును జునోసిస్ డేగా జరుపుకొంటూ పెంపుడు శునకాలకు యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నారన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. జిల్లాలో దాదాపు 17వేల డోసులు అందుబాటులో ఉన్నాయని పెంపుడు జంతువుల ప్రేమికులందరూ వ్యాక్సినేషన్ వేయించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారీగా మండలాల్లో గ్రామాల్లో పశు వైద్యశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత రేబిస్ టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. పెంపుడు జంతువులు నేటి ప్రస్తుత కాలంలో కుటుంబాల్లో భాగాలుగా ఉన్నాయని వాటి సంరక్షణ తోపాటు వాటి నుంచి మనం కూడా సురక్షితంగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. జంతు ప్రేమికులందరూ జంతు సంక్రమిత దినోత్సవాన్ని గుర్తుంచుకొని యాంటి రేబిస్ వ్యాక్సినేషన్ చేయించుకోవాలని కోరారు. జంతువుల మధ్య ఉండే పశు వైద్య డాక్టర్లు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా వ్యాక్సినేషన్ నిర్వహించాలని అన్నారు.

**పశుగ్రాస వారోత్సవాల గోడపత్రాలు విడుదల..**

అనంతరం ఈ నెల జులై 7 నుంచి జులై 14 వరకు నిర్వహించే పశుగ్రాస వారోత్సవాల గోడపత్రులను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిడి రంగస్వామి, ఇన్చార్జి డిడి శ్రీనివాసరెడ్డి,ఏడి డాక్టర్ సుబ్బరాయుడు, ఏడి డా. నేతాజీ, ఏడి డా.మాధవి, డా. సంధ్యారాణి, డా.చాంద్ బాషా, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9వ తేదీన మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీకార్మికుల సేవలు బంద్

**జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో భాగస్వామ్యం కానున్న మున్సిపల్ కార్మికులు.**
**కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలి.**
**సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు.**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** జూలై 9న మున్సిపాలిటీ పరిధిలోపురకార్మికుల సేవలు బంద్ పాటిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు.బద్వేల్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు ఈనెల 9 దేశవ్యాప్త సమ్మెలో భాగస్వామ్యం కానున్న మున్సిపల్ కార్మికులు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2025 జూలై 09వ తేదిన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం పై మున్సిపల్ కార్మికుల గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని, కాంట్రాక్ట్- అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆప్కాస్ సంస్థను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా విస్తరింప చేయాలని, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ లను సత్వరమే పరిష్కరించాలని, రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని ఆలోపు మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, రాష్ట్రంలో పని గంటలు పెంచే ఆలోచనను విరమించుకోవాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు



వేతనాలు పెంచాలని, గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కై జాతీయ కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు పి.శ్యామ్ ప్రవీణ్,డి. నాగేంద్రబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు డి.హరి, కోశాధికారి కె.శివకుమార్, ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసులు,డి.దేవమ్మ, కార్యదర్శులు సత్యరాజు,యన్.పాలయ్య కమిటీ సభ్యులు పి.పెంచల వరప్రసాద్, టి.కిరణ్,ఐ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకోణలో నాలుగు నెలల పాటు భాగవత సప్తాహం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని వెలిగండ్ల గ్రామం వద్ద ఉన్న దేవరకోన ఆలయం వద్ద ఆదివారం ఛాథర్మాసదీక్ష ప్రారంభమైంది. ఈ దీక్ష కార్తీక పౌర్ణమి వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. ఇక్కడ భాగవతం, భారతం, రామాయణం, ఈ మూడు పట్టణాలు, నాలుగు నెలలపాటు చదివించబడుతుందని భాగవత పండితులు తెలిపారు. అలాగే నిత్య హెూమాది కార్యక్రమం జరగ న్నాయి అన్ని ప్రాంతాలలోనిభాగవత భక్త సమాజం భాగవత భక్త సమాజం కార్యవర్గ మరియు సభ్యులు పండితులు తదితరులు పాల్గొన్నారు. ప్రతినిత్యం టిపన్ భోజనం అన్నే సదుపాయం కలగని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని భాగవత పండితులు అన్నారు.

# వెల్లాల పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

**ఏకాదశి పూజలో తరించిన భక్తులు**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పురాతన శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి పుణ్యక్షేత్రంలో ఆదివారం తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహిం చారు స్వామి వార్లకు ఉదయం నుండే అభిషేకాలు పూజలు నిర్వహించారు ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి శ్రీ సంజీవ రాయస్వామి భక్తులకు దర్శనమిచ్చారు ఈ పూజ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు శ్రీభీమలింగేశ్వరస్వామిశ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి అర్కటవేముల గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి పురాతన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు భజన సంకీర్తనలతో ఆలయంమారు మోగిపోయింది టంగుటూరు గ్రామంలో వెలిసిన శ్రీ మదన గోపాల స్వామి శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు నిర్వహించారు. గ్రామాల్లో ఉదయం నుండి పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు ఆలయాలను సందర్శించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం - ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి సమస్యల స్వీకరణ**
**సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**అట్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది దాటిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజలకు ఏం చేశామో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గత ఐదు రోజుల నుండి బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలోని 12 పంచాయతీలలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను పలకరిస్తూ అభివాదం చేస్తూ ప్రజల నుండి వచ్చే సమస్యలను స్వీకరిస్తూ సంబంధిత అధికారులు నుండి సమస్యను పరిష్కారం అయ్యే దిశగా ముందుకెళ్తున్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా ప్రజలకు మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు ఏం అందించామో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో కూడా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు మంచూరు సూర్యనారాయణ రెడ్డి గ్రామాలలోకి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ప్రజల నుండి భారీ ఎత్తున ఘన స్వాగతం లభిస్తోంది ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసుల



రెడ్డి, మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, ఉప్పత్తి సుబ్బా రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలను చూసి సుపరిపాలనలో మేము సైతం

**16 కుటుంబాలు టిడిపిలో చేరికలి**



**పులివెందుల, వేముల, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి సుపరిపాలనలో మేము సైతం భాగస్వాములైవుతామని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీలోకి స్వచ్ఛందంగా చేరికలు పెరుగుతున్నాయని తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి,పేర్ల శేషా రెడ్డిలు అన్నారు. ఆదివారం సాయంత్రం పెండ్లూరు గ్రామంలో టీడీపీ నాయకుడు కల్లూరి చంద్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రామిరెడ్డి నరసింహ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,వంశీ, సింహాద్రి,హరి,విక్రమ్, చంద్ర,గంగులయ్య, రాముని పెద్ద,రాముని చిన్న, లక్ష్మీనారాయణ, మేరీ బాబు, గంగులయ్య టైలర్,రామ్మోని నడిపి,ముత్తయ్య,ముసలయ్య, చిన్నయ్య లకు పార్టీ కండవాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో అవేంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి చంద్రసేన రెడ్డి, చిన్న అంకిరెడ్డి, అంకిరెడ్డి, నాగభూషణం రెడ్డి, బాల ఓబుళరెడ్డి,మండల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెడ్డి సోదర సోదరీమణుల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

**అఖిల భారతరెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**
**రాష్ట్ర కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 70 లక్షలు పైబడి జనాభా ఉన్న మన రెడ్డి సోదరా సోదరీమణుల హక్కుల సాధన కోసం ప్రతీ ఒక్కరు సంసిద్ధం కావాలని అఖిల భారతరెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారు పల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డిలు రాష్ట్రంలో ఉన్న రెడ్డి సోదరులకు పిలుపునిచ్చారు, ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఎన్జీవో లో జరిగిన అఖిల భారత రెడ్డి సంఘం తొలి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్మ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి, మహిళ నాయకురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రామ భూపాల్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలుతెలిపారు. రాష్ట్రంలోని రెడ్లు హక్కుల సాధన కోసం పోరాడేందుకు సర్వ సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ కు తక్షణమే చైర్మన్ను ప్రకటించాలని, అంతేకాకుండా సదరు కార్పొరేషన్ ద్వారా పేద రెడ్లు జీవన మనుగడకు అవసరమైన రుణాలను మంజూరు చేయడానికి రెండు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని, అలాగే రాష్ట్రంలో రెడ్లు చాలామంది నిరుపేదలుగా జీవనం



సాగిస్తున్నారని వారందరికీ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయాలని, రెడ్లపై రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా ఎక్కడైనా అన్యాయం జరిగితే వారికి నిరంతరం అండగా నిలిచేందుకు అఖిల భారత రెడ్డి సంఘం ముందుంటుందనే విషయాన్ని ప్రతీ ఒక్కరు అవగతం చేసుకోవాలని భరోసానిచ్చారు. అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్రంలో 26 జిల్లాలలో కమిటీలు నియమిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం నాయకులు గజ్జల వేమారెడ్డి, మూలే వెంకటరమణారెడ్డి, బొమ్ము లక్ష్మి పుల్లారెడ్డి, జ్యోతిక రెడ్డి, నంద్యాల చంద్రశేఖర్ రెడ్డి, దాదన సుబ్బారెడ్డి, బొల్లవరం నారాయణరెడ్డి, సి.లక్ష్మిరెడ్డి, నారుపల్లె లక్ష్మీనారాయణ రెడ్డి, అమ్మిరెడ్డి చిన్న అంకిరెడ్డి,బి. శ్రీనివాసులు రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,ఎ. ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు